అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 20 ఏప్రిల్ 2025 | పేజీలు : 04

పట్టణాన్ని సుందరీకరిస్తా ..ఎన్నికల హామీలను అమలు పరుస్తా : మంత్రి సవిత

సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణంకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 19 ప్రభాతవార్త

పట్టణాన్ని అత్యంత సుందరీకరణగా తీర్చు దిద్దుతానని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జౌలీ చేనేత శాఖ మంత్రి ఎస్ . సవిత అన్నారు. శనివారం పట్టణంలో చెరువు రోడ్డులో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం కు శంకుస్థాపన చేసిన తదనంతరం మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీ లోని ఉప్పరవాడలో 15 లక్షలు, బి టి ఆర్ కాలనీలో 15 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజ్ సిసి రోడ్లు నిర్మిస్తామన్నారు అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎన్నికల హామీల లో భాగంగా ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రైల్వే స్టేషన్ కి వెళ్లే రోడ్డుకు 50 లక్షల రూపాయలు నిధులతో రోడ్డు పూర్తి చేసామని అదేవిధంగా వై జంక్షన్ వద్ద సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేశామని, కోనాపురం గ్రామానికి ఒక కోటి రూపాయలతో బీటీ రోడ్డు, 50 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులు త్వరలో జరుగుతాయన్నారు. పట్టణంలో అన్నా కాంటీన్ ను 62 లక్షల రూపాయలతో భవనం నిర్మిస్తామన్నారు. మున్సిపాలిటీ లో 2 కోట్ల 10 లక్షల రూపాయలతో నారాయణమ్మ కాలనీలో డ్రైనేజీ, బీటిఆర్ కాలనీలో డ్రైనేజీ మరియు దర్గాపేట డ్రైనేజీ లకు ప్రతిపాదనలు పంపామని ప్రతిపాదనలు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. గత 5 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి మేము 10 నెలల లోనే చేసి చూపిస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి గాలికి వదిలేసారని తెలిపారు. ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. త్వరలో మున్సిపాలిటీలో ఇంటింటికి డస్ట్ బిన్ లు కూడా పంపిణీ చేస్తామన్నారు. అర్హులైన నిరుపేదలందరికి ఇల్లు నిర్మిస్తామన్నారు .రాష్ట్రంలో రాజకీయ ఉనికి కోసమే వైసిపి పార్టీ రాస్తా రోకోలు ధర్నాలు చేస్తున్నారని ప్రజల సమస్యలు కోసం కాదన్నారు. గత ప్రభుత్వం లో 5 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి. కూటమి ప్రభుత్వం లో 10 నెలల్లో జరిగిన అభివృద్ధి చర్చకోసం సిద్ధమని మంత్రి అన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు త్రివేంద్ర శ్రీరామ్ యాదవ్ సోమశేఖర్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో చదువు చెప్పే ఉపాధ్యాయున్ని అవమానించారు

- కూటమి ప్రభుత్వం వచ్చాకే ఉపాధ్యాయులకు గౌరవం దక్కింది
- ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎమ్మెల్యే దగ్గుపాటిని ఘనంగా సన్మానించిన అర్బన్ నియోజకవర్గ ఉపాధ్యాయులు



ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

గత ఐదేళ్ల వైసిపి పాలనలో చదువు చెప్పే ఉపాధ్యాయుడిని తీవ్రంగా అవమానించారని కనీసం ఒక ఉపాధ్యాయున్ని, ఉపాధ్యాయుడుగా చూడలేదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దగ్గుపాటిని ఘనంగా సన్మానించారు. నగరంలోని పలు పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలకు అప్ గ్రేడ్ చేయడం, 25 ఏళ్లుగా పోస్టులు మంజూరు కానీ పాఠశాలలకు ఉపాధ్యాయుల పోస్టులు వచ్చేలా చేయడంపై మున్సిపల్ ఉపాధ్యాయులు, టి.ఎన్.యు.ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియ జేశారు. అలాగే పలు సమస్యల మీద ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యే కావడంలో పరోక్షంగా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. వారు నాపై చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. అందుకే ప్రతి నెలలోనూ కొన్ని పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎవరూ పాఠశాలల్లో ఉన్న ఇబ్బందులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా వాటిని పరిష్కరించేందుకు తాను ముందుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, టీఎన్ యుఎస్ జిల్లా అధ్యక్షులు జయ పాల్, రాష్ట్ర సహాధ్యక్షులు రామలింగప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి రమణ ప్రసాద్, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్, జనార్ధన్, నాగభూషణం నాయుడు, ఎపిటిఎఫ్ నాయకులు ఓబులేష్, పెద్దన్న, నారాయణ నాయక్, జయరాం నాయుడు, సామ్ కుమార్, భాగ్యరాజ్, గోవర్ధన్, గంగాధర్, యుగంధర్, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, వెంకట రాముడు, శ్రీపతి, రాజన్న, నాగరాజు, గోవర్ధన్, విరుపాక్షి గౌడ్, రామానుజన్, శ్రీనివాసులు, రామకృష్ణ, రవి, ప్రభాకర్, నరసింహులు, శ్రీనివాసులు, వేణు, నౌషద్, ప్రదీప్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అభివృద్ధి పనులు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద ఆయా గ్రామాల్లో త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద డిఎల్సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను అందజేయాలన్నారు. గుంతకల్లు మండలం గుండాల తాండా, వజ్రకరూరు మండలం వెంకటపల్లి పెద్ద తాండా, వెంకటం పల్లి చిన్న తాండా, సింగనమల మండలం నాగులగుడ్డం తాండాలలో ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో పిఎంఏవై పథకం కింద గృహాల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని, పంచాయతీ రాజ్ కింద ఆయా గ్రామాల్లో సిసి రోడ్లను గుర్తించి ఉపాధి హామీ కింద అంచనాలను తయారు చేసి ఆమోదం తీసుకోవాలని, విద్యుత్ శాఖ కింద గిరిజన కుటుంబాలకు రూఫ్ టాప్ క్రింద సోలార్ తో విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేసుకోవాలని, ఆయా గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ క్రింద మంజూరైన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఆయా గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ కార్డులు పెండింగ్ లేకుండా పంపిణీ చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద అర్హతలతో గుర్తించబడిన వారికి గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలకు మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని, ఆయా గ్రామాల్లో సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఆయా గ్రామాల్లో ఎన్ఎల్ఎం, పిఎంఈజిపి కింద గిరిజన లబ్ధిదారులకు గొర్రెలు మరియు మేకల పెంపకం కోసం బ్యాంకు వారి సహకారంతో రుణాలు మంజూరు చేయాలని, నిరుద్యోగ యువతీ యువకులకు టైలరింగ్, కంప్యూటర్ బేసిక్ మరియు ఎలక్ట్రీషియన్, సంబంధిత శిక్షణ ఇవ్వాలని, ఆయా శాఖల కింద చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వ రమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, ఐసిడిఎస్ పిడి జయలక్ష్మి, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తు స్థితిని ఎప్పటికప్పుడు కనుక్కోవచ్చు : జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణ, ఇతర క్లెయిములకు సంబంధించిన అంశాలపై చేసిన ధరఖాస్తుల స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొనే అవకాశాన్ని భారత ఎన్నికల కమిషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయ సారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 1819 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఓటర్ల రేషనలైజేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. దీనికోసం ముందుగానే ఆయా పార్టీలు తమ ఏజెంట్ల ద్వారా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వివరాలను సేకరించి సన్నద్ధంగా ఉంటే ప్రక్రియను సులువుగా పూర్తి చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలోకలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్ , టిడిపి పార్టీ ప్రతినిధులు ఎస్. ఆదినారాయణ, జనసేన పార్టీ ప్రతినిధి అబ్దుల్ ఖాదర్, బిజెపి పార్టీ ప్రతినిధి ఎస్. రామాంజినేయులు, సిపిఎం పార్టీ ప్రతినిధి గంగదరి, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఏ సుబ్బరాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె. భరణి ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్లలో మెడికల్ సర్టిఫికెట్ టెన్షన్..!

- ఈనెల 24 నుండి 26 వరకు అనంతపురం జీజీహెచ్‌లో మెడికల్ క్యాంపులు
- సదరం సర్టిఫికెట్లు పొందిన టీచర్లతో పాటు పీహెచ్ టీచర్లు హాజరుకావాల్సిందే
- మెడికల్ సర్టిఫికెట్లు ఫేక్ అని తెలితే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

సదరం సర్టిఫికెట్లు పొందిన టీచర్లతో పాటు పీహెచ్, వివిధ వ్యాధులతో బాధపడుతూ తల్లిదండ్రుల మీద ఆధారపడిన పిల్లలున్న టీచర్ల సర్టిఫికెట్లను పరిశీలన చేయడానికి విద్యాశాఖ ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తుంది. అయితే ఇప్పటి వరకు ఫేక్ సర్టిఫికెట్లుతో బదిలీల్లో లబ్దిపొందిన పలువురు టీచర్లలో టెన్షన్ మొదలైంది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1743 పాఠశాలల్లో 15,064 మంది టీచర్లు పనిచేస్తున్నారు. అందులో టిస్ ఆధారంగా శారీరక వికలాత్వం -431 మంది, ఆటిజం-2, బ్లయిండ్‌నెస్ అండ్ లో విజన్-118, చెవిటి-మూగ-65, బహువికలాత్వం-11 మొత్తం 627 మంది పీహెచ్ టీచర్లు ఉన్నారు. 2023లో జరిగిన టీచర్ల బదిలీల్లో 363 మంది టీచర్లు ప్రిఫరెన్సియల్ క్యాటగిరీలో పాయింట్లు పొంది కోరుకున్న స్థానాలకు బదిలీ అయ్యారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీచర్ల సీనియార్టీ జాబితానును తయారు చేసింది. అయితే గతంలో జరిగిన బదిలీల్లో స్పెషల్ పాయింట్లు, మెడికల్ గ్రౌండ్ కింద ప్రిఫరెన్సియల్ కేటగిరీ కోరుకొను వారికి ఇంతకు ముందే జారీ చేసిన సర్టిఫికెట్లను ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌లోని మెడికల్ బోర్డుచే పరిశీలన చేసి సర్టిఫికెట్ ఇవ్వడానికి విద్యాశాఖ చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు మెడికల్ క్యాంపులు నిర్వహించనుంది. సదరం సర్టిఫికెట్ ఉన్నవారితో సహా పీహెచ్ వారందరూ మరల పరిశీలన కోసం కాంపులకు వెళ్ళాలని, నిబంధనల ప్రకారంగా సదరం సర్టిఫికెట్ ఉన్న వారివి మరల వాస్తవంగా పరిశీలన చేయాల్సిన అవసరం లేదని, వీరికి ఇది ఫార్మల్ మాత్రమేనని, సదరం సర్టిఫికెట్ ఉన్నా ఎంఆర్ పిల్లలు ఉన్న వారు కూడా ఫార్మల్ పరిశీలన కోసం వెళ్ళాలని, క్యాన్సర్, న్యూరో సర్జరీ, ఓపెన్ హార్ట్ సర్జరీ, బోన్ టిబి, కిడ్నీ-ఆర్గన్ ట్రాన్సలేషన్, డైయాలసీస్, హార్ట్ హోల్స్, తలసీమియా, హెమోపిలియా, జువెనైన్ డయాబిట్స్ ఉన్న పిల్లలు తదితర వ్యాధులకు సంబంధించి జీజీహెచ్ డాక్టర్లు వైద్య పత్రాలు పరిశీలించి సర్టిఫికెట్లను ఇస్తారని, టీచర్లు అందజేసిన పత్రాలు తేదాలు ఉన్నాయని, ఫేక్ అని స్పెషలిస్ట్ డాక్టర్స్ కమిటీ నిర్ధారిస్తే వారిపై తక్షణం శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కమిషనర్ డీఈవోను ఆదేశించారు. అయితే గతంలో కొందరు టీచర్లు డాక్టర్లపై ఒతిళ్లు చేసి పర్సెంటేజ్‌ను ఎక్కువ వేయించి పీహెచ్ సర్టిఫికెట్లు పొంది బదిలీల్లో పాయింట్లు పొంది కొరుకున్న స్థానాలకు బదిలీ అయ్యారని విద్యాశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే విద్యాశాఖ తాజాగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తుండటంతో తమ పీహెచ్ సర్టిఫికెట్లు ఫేక్ అని ఎక్కడ భయటపడుతాయోనని టెన్షన్‌కు గురవుతున్నారు. అంతే కాకుండా తాజాగా జరిగే మెడికల్ క్యాంపులకు హాజరై తాజాగా మెడికల్ సర్టిఫికెట్లు పొందితేనే బదిలీల్లో పాయింట్లు పొందడానికి అవకాశం ఉంటుంది. ఆ మూడు రోజులు జరిగే మెడికల్ క్యాంపుల్లో ఫేక్ మెడికల్ సర్టిఫికెట్లు భయటపడే అవకాశం వుంది. అలాంటి ఫేక్ మెడికల్ సర్టిఫికెట్లు భయటపడితే అలాంటి టీచర్లపై విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచిచూడాల్సిందే.

మెడికల్ సర్టిఫికెట్లు పరిశీలనకు హాజరుకావాల్సిందే : డీఈవో ఎం.ప్రసాద్ బాబు

రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ సర్టిఫికెట్లు పరిశీలనకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. ఈ మెడికల్ క్యాంపులకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పీహెచ్ టీచర్లతో పాటు సదరం సర్టిఫికెట్లు ఉన్న టీచర్లు, వివిధ వ్యాధులతో బాధపడుతూ తల్లిదండ్రుల మీద ఆధార పడిన పిలులున్న టీచర్లు హాజరుకావాల్సిందే. ఆ మూడు రోజులు జరిగే మెడికల్ సర్టిఫికెట్లు పరిశీలనకు హాజరై తాజాగా మెడికల్ సర్టిఫికెట్లు పొందిన టీచర్లకు మాత్రమే బదిలీల్లో పాయింట్లు పొందే అవకాశం కల్పిస్తాం. ఒక వేళ మెడికల్ సర్టిఫికెట్లు పరిశీలనలో టీచర్లు అందజేసిన సర్టిఫికెట్లు ఫేక్ అని తెలితే వారిపై ఖచ్చితంగా శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

అత్యధిక వర్షపాతం గల చిరపుంజిలో నీలకంఠాపురం రఘువీరారెడ్డి

- ఇలాంటి వర్షాలు రాయలసీమలో పడాలని ఆకాంక్ష - ఓ వీడియో వైరల్

అనంతపురం, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త బ్యూరో)

కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ మంత్రి , సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి ప్రస్తుతం మేఘాలయ రాష్ట్రంలో పరిధిస్తున్నాడు. మేఘాలయ లోని తూర్పు ఖాశి జిల్లాలో చిరపుంజి ప్రాంతం ఉంది. భారత దేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతంగా అనంతపురం జిల్లా ఉంటే అత్యధిక వర్షపాతం గల ప్రాంతముగా చిరపుంజి కి గుర్తింపు ఉంది. దశాబ్దాల కాలం నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాలు సరిగా పడక కరువు పరిస్థితులను కళ్లారా చూసి ఇక్కడి పరిస్థితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ సీనియర్ నేత రఘువీర రెడ్డి, పలువురు జిల్లా నేతలు తీసుకెళ్లారు..ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అక్కడ (చిరపుంజి)ప్రకృతిని తాజాగా ఆస్వాదిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఓ వీడియో విడుదల చేశారు. .. ఖికరువు ప్రాంతంలో పుట్టిన నాకు 365 రోజులూ వర్షాలు కురిసే చిరపుంజిని చూసినప్పుడు చాలా సంతోషంగా ఉంది. ఇలాగే రాయలసీమ నుండి అన్ని కరవు ప్రాంతాలలో మంచి వర్షాలు పడాలని వర్ష దేవతలను, భగవంతుడి కోరుకుంటున్నాఖి అని పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ఈ ప్రాంతంలో పాటిస్తున్నను. ఎప్పుడు వర్షం చుక్కలు పడుతూనే సంవత్సరంలో 365 రోజులు వర్షాలు ఇక్కడ వర్షాలు చూసి చాలా ఆనందంగా అద్భుతంగా అత్యధిక వర్షపాతం గల ప్రాంతంగా చిరు పుంజుకి ఉంటే అత్యంత వర్షపాతం గల రెండవ జిల్లాగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు గుర్తింపు లేదని ఇప్పుడు అది శ్రీ సత్యసాయి జిల్లా అయిందన్నారు . శ్రీ సత్యసాయి జిల్లా కు చెందిన వ్యక్తిగా, కరువు పరిస్థితులు తెలిసిన వ్యక్తిగా చిరపుంజి ప్రాంతంలో పడుతున్న వర్షాలు చాలా ఆనందంగా ఇక్కడ కురిసే వర్షం నీరు బ్రహ్మపుత్ర నదిలోకి వెళ్తుందని అక్కడి నుంచి పక్కనే ఉన్న బాంగ్లాదేశ్ దేశానికి వెళ్తుందన్నారు. చిరు పుంజి ప్రాంతంలో పడే నీరు బంగ్లాదేశ్ లోని డెల్టా ప్రాంతానికి పుష్కలంగా వెళుతుందన్నారు.. యువర్ ఇలాంటి వర్షాలే వెనుకబడిన పాలసీమ లాంటి జిల్లాలో పడాలని వర్ష దేవతలను కోరుకుంటున్నట్లు మాజీమంత్రి, సి డబ్ల్యూ సి సభ్యుడు రఘువీరారెడ్డి ఒక వీడియో ద్వారా అభిప్రాయపడ్డారు..

అమరావతి తప్ప..మరో ఆలోచన చేయని చంద్రబాబు

- మహాద్భుత రాజధాని పేరిట అన్ని ప్రాంతాలకు అన్యాయం - అవినీతికి చిరునామాగా అమరావతిని మారుస్తున్న చంద్రబాబు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిత ప్పా మరో ఆలోచన చేయకుండా అన్ని ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి రాజధానిపేరిట గతంలో 53వేల ఎకరాలకుపైగా సేకరించి ఐదేళ్ల పాలనలో తాత్కాలిక భవనాలు తప్పా ఏ ఒక్క శాశ్వత భవనాన్ని చంద్రబాబు నిర్మించ లేకపోయారన్నారు. నేడు మళ్లీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మరోమారు అమరావతి పేరిట గతంలో సేకరించిన భూములకు అదనంగా మరో 43వేల ఎకరాలను సమీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మహాద్భుత రాజధాని పేరిట కీర్తి కాంక్షతో

మిగతా 3లో...

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రాలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలి

కంబదూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో గూడన్న

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని ఎంపీడీవో గూడన్న అన్నారు. శనివారం కంబదూరు మండల కేంద్రం లోని గ్రామ సచివాలయం 2 వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర లో భాగంగా పాడుబడిన ఎలక్ట్రానిక్ రీసైక్లింగ్ అంశంపై పై ఎంపిడిఓ గూడెన్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే పాడైపోయిన ఎలక్ట్రానిక్ రీసైక్లింగ్ పట్ల ప్రత్యేక ర్యాలీ చేపట్టారు. ప్రతి కార్యాలయంలో మూలనపడ్డ పాత ఎలక్ట్రానిక్ వస్తువుల ను ప్రభుత్వానికి అందజేయాలని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు సచివాలయం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కన్నేపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీ దృశ్యం

మండలంలోని కన్నేపల్లి గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని కన్నేపల్లి గ్రామంలో వంచాయతీ కార్యదర్శి యోగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర సత్య దివాస్పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామాలలో ప్రతిరోజు చెత్తను సేకరించి పంచాయతీలో ఎక్కడ చెత్తరహిత వీధులను ఉండేలా చూడాలని క్లాప్ మిత్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి నాగరాజు యాదవ్, తెదేపా నాయకులు శిరియన్న , డీలర్ రాజేష్, బుడిమేపల్లి అంజి, యానిమేటర్ రాజేష్ మరియు పంచాయితీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్రిస్వామీ సచివాలయం సిబ్బంది తెదేపా నాయకులు, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

బీసీ. కార్యవర్గ సమావేశానికి హాజరైన కళ్యాణదుర్గం బీసీ అధ్యక్షులు

శెట్టూరు. ఏప్రిల్. 19. ప్రభాతవార్త.

మండలానికి చెందిన బిసి తాలూకా అధ్యక్షుడు ముచ్చర్లపల్లి విజయ్ కుమార్ వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం విజయవాడలో జరిగినటువంటి. బీసీ నూతన అధ్యక్షుల పరిచయం మరియు కార్యవర్గ సమావేశానికి. పాల్గొన్నారు. అక్కడ జరిగినటువంటి శిక్షణ తరగతుల గురించి ప్రభాతవాత్తో. మాట్లాడుతూ. బీసీలకు పెద్ద పీఠం వేసినటువంటి పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ. బీసీలకు ఎన్నో పదవులు. ఎక్కువ ఎమ్మెల్యే స్థానాలను కేటాయించిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి పార్టీ అని ఇప్పుడున్న కూటమి బీసీలను అనిచి వేస్తున్న అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఈ శిక్షణ తరగతులు వివరించారని తెలియజేశారు

నేటి నుండి కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ తరగతులు

కళ్యాణదుర్గం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఇంగ్లీష్ లిటరసి అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 20వ తేదీ ఆదివారం నుండి కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక ఇంగ్లీష్ లెటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొంచికార్ మల్లికార్జున తెలిపారు. ఈ తరగతులను గత 22 సంవత్సరాలుగా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంగ్లీష్ భాషా పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి అనర్గళంగా ఇంగ్లీషులో మాట్లాడే భావవ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ వేసవి శిక్షణా తరగతులను ఈనెల 21 తేదీ నుండి నెల రోజులపాటు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్ వరకు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు

ఎస్ కొండాపురంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

స్వచ్ఛ దివస్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

మండలంలోని సంతే కొండాపురం గ్రామపంచాయతీ నందు శనివారం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోని సిస్టమ్స్ ప్రింటర్స్ క్లీన్ చేశారు అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో మానవహారము నిర్వహించి, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి ఈ వేస్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం పంచాయతీ కార్యదర్శి అనిత క్లాప్ మిత్రులతో సమావేశం నిర్వహించి పంచాయతీలోని ప్రతి వీధిని శుభ్రంగా ఉంచాలని నీరు నిలిచిన చోట బ్లీచింగ్ చెల్లి ప్రజలు చెత్త ఎక్కడబడితే అక్కడ పడేయకుండా అవగాహన కల్పించి చట్ట సేకరణ చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత పంచాయతీ కార్యదర్శి అనిత సీసీ కామరాజు సచివాలయం ఉద్యోగులు లలిత నిర్మల వినోదమ్మ అభిషేక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఉద్యాన రైతులకు శుభవార్త

శెట్టూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఉద్యనా రైతులకు ఉద్యాన అధికారిణి గౌసియా. ప్రస్తుతం ఉద్యనా శాఖ వారు 202526 ఆర్థిక సంవత్సరం రైతులకు కొత్త తోటల పెంపకం కింద అరటి, బొప్పాయి, చీని, దానిమ్మ, నేరేడు, డ్రాగన్ ఫ్రూట్, విడిపూల సాగు కింద హైబ్రిడ్ బంతిపూలు,చామంతి, కనకాంబరం, ఫారం పాండ్స్, కమ్యూనిటీ ఫార్మ్ పాండ్స్, ప్యాక్ హౌస్,రైపెనింగ్ ఛాంబర్స్, సోలార్ కోల్డ్ రూమ్స్, ఉద్యాన యాంత్రికరణ క్రింద తైవాన్ స్ప్రేయర్స్, మినీ ట్రాక్టర్స్, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు, మ్యాంగో ఫ్రూట్ కవర్స్, (ఖీది/ఖీగి) కింద 40 50 రాయితీ అందిస్తున్నామని తెలియజేశారు. ఆసక్తి గల రైతులు రైతు సేవ కేంద్రం అధికారులను కలిసి ఏప్రిల్ 27 తారీకు లోపు రైతుల పేర్లు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ రాయితీ పొందాలనుకునే రైతులు తప్పనిసరిగా వారు వేసిన ఉద్యాన పంటలను "ఈ పంట నమోదులో "కచ్చితంగా నమోదు చేయించుకుని ఉండాలి లేదా ఏ పథకానికి అర్హులు కాదని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని ,సెట్టూరు, మండలం. రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఘనంగా వేణురెడ్డి జన్మదినం

దీపిక వేణు రెడ్డిలను సన్మానిస్తున్న నాయకులు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త

వైసిపి ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హిందూపురం పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వేణురెడ్డికి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు అదే విధంగా కదిరి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ హిందూపురానికి వచ్చి వేణు రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి ఆయనను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వేణు రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేణు రెడ్డిని వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

న్యాయమైన డిమాండ్లు తీర్చాలని సిహెచ్ఓల నిరసన

శాంతియుతంగా నిరసన తెలిపిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

డిఎంహెచ్ఓ ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

సత్య సాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

డిఎంహెచ్ఓ కి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసులు (సిహెచ్ఓలు) తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలని డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట శనివారం నిరసన చేపట్టారు. జిల్లాలోని మొత్తం 372 మంది సిహెచ్ఓలు కార్యాలయం వద్దకు చేరుకున్నప్పటికీ, పోలీసుల ద్వారా వారిని ఆవరణంలోకి రానివ్వకుండా అడ్డుకున్నారు. నిరసనకు అనుమతి లేదంటూ డిఎంహెచ్ఓ ఫైరోజా బేగం ఇచ్చిన సూచనల మేరకు పోలీసులు వారిని గేటు వద్దే ఆపారు.దీనితో నిరసనకారులు ప్లకార్డులు పట్టుకొని శాంతియుతంగా గేటు వద్దనే నిరసన నిర్వహించారు.అనంతరం ఏపీఎంసీఏ యూనియన్ నాయకుల చొరవతో డిఎంహెచ్వోను కలిసిన వారు, తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఏపీఎంసీఏ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ మాట్లాడుతూ, "మేము న్యాయమైన డిమాండ్లను మాత్రమే కోరుతున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అని అన్నారు.ఆయన వివరించిన డిమాండ్లలో కీలకంగా ఆరు సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసిన సిహెచ్ఓల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి.ఎన్ హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 ఫిట్మెంట్ ఇవ్వాలి. ఎన్ హెచ్ ఆర్ మార్గదర్శకాల ప్రకారం లాయల్టీ బోనస్ ఇవ్వాలి.పెండింగ్లో ఉన్న అన్ని పి.బి.ఐలను క్లియర్ చేయాలి.హెడ్క్వార్టర్స్ స్టే కోసం హెచ్ఆర్ఏ కల్పించాలి. అద్దె బిల్లులు, విద్యుత్ బిల్లులు చెల్లించాలి.ఎన్ క్యూ ఏ ఎస్ తయారీ నిధిని రూ.40,000కి పెంచాలి. ప్రతిఉద్యోగికి ఈపీఎఫ్ఓ సదుపాయం కల్పించాలి. మొత్తంగా 16 డిమాండ్లను ప్రభుత్వం ముందుకు పెట్టారు. అదేవిధంగా పరిగి సిహెచ్ఓ సుమియా మాట్లాడుతూ, "మహిళలు 24 గంటల పాటు ఆసుపత్రుల్లో పని చేయాలనే ప్రభుత్వ ఆదేశాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఆసుపత్రుల్లో సదుపాయాలు లేవు, భద్రత లేని పరిస్థితుల్లో పని చేస్తున్నాం" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపి ఎంసీఎ సత్య సాయి జిల్లా ప్యానెల్ అధ్యక్షుడువై.కార్తీక్ రెడ్డి ఉపాధ్యక్షుడు పి.చంద నప్రధాన కార్యదర్శిశ్రీదేవి, జాయింట్ సెక్రటరీనందీశ్వర్, జాయింట్ సెక్రటరీఉమాదేవి, ట్రెజరర్బి.వేణుగోపాల్ నాయక్ ,ట్రెజరర్లరమ్య మరియు జైతేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేరమ్మ దేవాలయ నిర్మాణంకు ఎమ్మెల్యే విరాళం

ఇచ్చిన మాట నిలుపుకున్న ఎమ్మెల్యే కాలవ

కేరమ్మ దేవాలయ నిర్మాణంకు రూ.50వేలు

డి.హీరేహాళ్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

విరాళం అందజేస్తున్న ఎంపిటిసి తదితరులు

రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గత ఎన్నికల ముందు సోమలాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు ఇచ్చిన తన వ్యక్తిగత హామీని నెరవేర్చి మట నిలుపుకున్నారు. వివరాల్లోకి వెళితే డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో కాలిని వాసులు నిర్మించ తలపెట్టిన కేరమ్మ దేవాలయంకు గత ఎన్నికల ముందు ప్రచారంకు వెళ్లిన సందర్భంగా విరాళం కోరారు. అందుకు సమమ్మతించి ఆయన అప్పట్లో వారికి మాటఇచ్చిన విధంగా శనివారం చెర్లోపల్లి ఎంపిటిసి మొండి మల్లికార్జున, ఆ గ్రామానికి చెందిన తెలుగుతమ్ముళ్ల ద్వారా రూ.50వేలు విరాళం పంపి కాలనీవాసులకు అందించారు. విరాళం అందుకున్న కేరమ్మ దేవాలయం కమిటి సభ్యులు, కాలనీ వాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు ఇచ్చిన మాట ప్రకారం దేవాలయ నిర్మాణంకు విరాళం అందజేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అంగడి రాజశేఖర్, బీమలింగ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణ బార్గవ ఆధ్వర్యంలో వ్యర్థాల సేకరణ పై అవగాహన కల్పించారు. ఆర్డిఓ వసంతబాబు, తహసీల్దార్ కేపీ బాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి ప్రసన్న, ఎంఈఓ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ గా వెళ్లి వ్యర్థాల గురించి నినాదాలు చేశారు. అక్కడకి వచ్చిన ప్రతి ఒక్కరు ఈ వెస్ట్‌ను అందించవలసిందిగా కోరారు. ఆర్డీఓ వసంతబాబు మాట్లాడుతూ మొబైల్ షాపుల్లోని ఈ వ్యర్థాలను మరియు లాప్టాప్ సర్వీస్ సెంటర్‌లోని పాడైపోయిన ల్యాప్టాప్‌లను,చార్జర్లను, టివిలను మున్సిపల్ కార్యాలయం నందు ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్ వద్ద గానీ, సమీపంలో గల వార్డు సచివాలయం వద్ద అందజేయాలని స్థానిక షాపు యజమానులకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక అంబేదనకర్ కూడలి నందు మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆలీఖాన్, టిడిపి నాయకులు సునీల్, మున్సిపల్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మాసిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శుద్ధ నీటి ప్లాంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

హిందూపురం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

నీటి ప్లాంట్ ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

హిందూపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం శుద్ధ నీటి ప్లాంటును మున్సిపల్ చైర్మన్ డి ఇ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బద్రీనాథ్ లక్ష రూపాయల వ్యయంతో నీటి ప్లాంట్ ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు దుర్గానవీన్ టిడిపినాయకులు కార్యకర్తలు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతో వ్యర్థాలను తొలగించాలి

గుత్తి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

నేటి సమాజంలో వ్యర్థమైన ఎలక్ట్రానిక్ పరికరాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించి, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, కృషి చేయాలని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, తాసిల్దార్ ఓబులేసు తదితరులు పేర్కొన్నారు. శనివారం గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ఆర్ఎస్ లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మేరకు,ఈ వేస్ట్ కలెక్షన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు... ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు... ప్రజలతో, ప్రభుత్వ కార్యాలయాలు, ఏడు సంవత్సరాల నుండి వ్యర్థాలను సేకరించారు..ఈ కార్యక్రమంలో డి ఈ హేమచంద్ర, మేనేజర్ రాంబాబు, ఎస్ఐ మహబూబ్ బాషా, ఆర్వో సతీష్ కమలాకర్, సచివాలయ మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఏపీ ట్రాన్స్కో కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ పిళ్లై, డి సాయి ఆధ్వర్యంలోనూ, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప ఆధ్వర్యంలోనూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ భారత్ కార్యక్రమాన్ని కొనసాగించారు

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేయండి

మడకశిర ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

పోలీసులతో మాట్లాడుతున్న జడ్జి

మే నెల 10వ తేది శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు మడకశిర జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అశోక్‌కుమార్ తెలియజేశారు. శనివారం కోర్టు ప్రాంగణంలో పోలీసుల తో జడ్జి ఆర్.అశోక్‌కుమార్ మాట్లాడుతూ 10 వతేది జరుగబోవు జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని వారిని కోరారు. కక్షిదారులు మరియు రాజీ పడదగు కేసులు ఉన్నవారు ఈ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాజ్‌కుమార్, నగేష్‌బాబు మరియు అన్ని మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

విశేష అలంకరణతో కూడిన శ్రీ ఆంజనేయస్వామి

బొమ్మనహాల్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామికి శనివారం పూజలు ఘనంగా జరిగాయి నేమకల్లు ఆంజనేయస్వామి వారికి శనివారం విశేష పూజా కార్యక్రమాలు చైత్రమాసం శుక్లపక్షము పాఠ్యమే సందర్భంగా స్వామివారి విశేషంగా పంచామృత అభిషేకము వెండి పూజా అలంకరణ విశేషాలంకారము కుంకుమా సింధూరంతో అర్చన నైవేద్యము సాయంకాలం స్వామివారి పల్లకి సేవ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా నేమకల్లు ఆంజనేయ స్వామి ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ మరియు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

శుభ్రత పాటిద్దాం.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధిద్దాం...

విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న డిఎల్‌డిఓ, ఎంపిడిఓ తదితరులు

డి.హీరేహాళ్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఎల్‌డిఓ జ్ఞానేశ్వరరావు

స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్రప్రదేశ్ సాధించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిఎల్‌డిఓ జ్ఞానేశ్వరరావు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఎంపిడిఓ దాస్‌నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, వెలుగు ఏపిఓ జైచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఇతర సిబ్బందితో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నుండి 150ఏ జాతీయ రహదారి మీదుగా ఎస్బిఐ కూడలి తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని పెంపొందించుకోవాలని నినాదాలు చేస్తూ ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పిచ్చి మొక్కలు తొలగించి చెత్త చెదారం తొలగించి శుభ్రపరిచి కార్యాలయం ఆవరణలో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలిసి స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర ఉద్దేశం పత్రంను చదివి వినిపించి డిఎల్‌డిఓ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు, చెత్తచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకూడదని, పనికిరాని వస్తువులను పంచాయితీ కార్మికులకు అప్పజెప్పాలా, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలను చైతన్య పరచాలని డిఎల్‌డిఓ సూచించారు. తమ పంరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు ధరిచేరవని, తద్వారా ఆరోగ్యకరమైన స్వర్ణాంధ్రను చూడగలుగుతామని ప్రజలకు ఈ సందేశం చేరవేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి బలరామరావు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానంలో బాధ్యతగా వ్యవహరించాలి

డి.హీరేహాళ్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

విఆర్ఓలు సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మునివేలు

అన్నదాతల బ్రహ్మములను చట్టపరంగా ఆధార్ లింక్‌తో అనుసంధానం చేసే సమయంలో విఆర్ఓలు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి ఏ రైతు పేరున ఎన్ని ఎకరములు భూమి ఉంది అన్న అంశాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని తహసీల్దార్ మునివేలు విఆర్ఓలకు సూచించారు. శనివారం ఆయన డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విఆర్ఓలతో సమావేశం నిర్వహించి రెవెన్యూ పాలనాపరమైన అంశాలను రైతులకు ఎలాంటి ఇబ్బందులు, నష్టాలు కలుగకుండా రైతుల ఆధారాలు, రికార్డుల మేరకు విమర్శలకు తావివ్వకుండా పొందపరచాలని తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్ రెసెలొసిస్టం కార్యక్రమం నిర్వహించిన సమయంలో ఆయా గ్రామాల్లోని రైతుల నుండి వారి భూముల ఆధార్ అనుసంధానంలో ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాకుండా చూసుకోవాలని తప్పిదాలు చోటు చేసుకుంటే చర్యలు తప్పవని తహసీల్దార్ విఆర్ఓలను హెచ్చరించారు. ఈ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా రైతుల నుండి గ్రామసభల్లో వ్యతిరేకత వ్యక్తం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత విఆర్ఓలదేనని అన్ని అంశాలు క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని తహసీల్దార్ సూచనలు చేశారు. అనంతరం భూ రీ సర్వే విషయంలో సర్వే విభాగం సర్వేయర్లకు సహాయ సహకారాలు అందిస్తూ రీ సర్వే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే సిబ్బందికి ఎప్పటికప్పుడు రైతుల భూముల వివరాలు వాటికి సంబంధించిన స్కెచ్‌లు ఆధారాలను చూపి సహకరించాలని తహసీల్దార్ సూచించారు.

డీలర్లు నిత్యావసర సరుకులు సకాలంలో అందించాలి.....

మండల పరిధిలోని చౌకధాన్యపు డిపో డీలర్లు బియ్యం కార్డులున్న అర్హులైన లబ్దిదారులకు అందించాల్సిన నిత్యావసర సరుకులు సకాలంలో అందించాలని లేదంటే చర్యలు తప్పవని తహసీల్దార్ మునివేలు హెచ్చరించారు. శనివారం ఆయన డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల చౌక దాన్యపు డిపో డీలర్లతో సమావేశం నిర్వహించి అర్హులైన వారికి నిత్యావసర సరుకులు పంపిణీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేశారు. ప్రతి లబ్దిదారునికి సంబంధించిన ఈ కేవైసీ విధిగా చేయించాలని, ఈ విషయంలో ప్రతి డీలరు తప్పనిసరిగా సకాలంలో జాగ్రత్తలు తీసఉకొని ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన బాధ్యత మీదేనని ఆయన ఆదేశించారు. నిత్యావసర సరుకుల పంపిణీ విషయంలో లబ్దిదారుల నుండి తమకు ఎలాంటి ఫిర్యాదులు అందకుండా చూసుకోవాలని సరుకులు సక్రమంగా పంపిణీ చేయగలిగితే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని పంపిణీ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చౌకదా

03ATP19_03ATP19.qxd 19-04-2025 PM 10:57 Page 1

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి

అనంతపురం వైద్యం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వేసవి దృష్ట్యా చలివేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా సాధ్యమైనంత వరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలని, పలుచని కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని, మధ్యాహ్నం 12 నుండి 3 గంటల మధ్యలో ఎండలో తిరగకుండా ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తికి చల్లని గాలి అందేలా చూడాలని, దుస్తులు వదులు చేసి,బాధితుడిని సాధ్యమైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహ ర్రావు, డిప్యూటీ డెమో త్యాగరాజు కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ బాబు, విజయ భాస్కర్ రెడ్డి,పవన్ కుమార్ కార్యాలయం ఇతర సిబ్బంది పాల్గొన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రం..... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి కార్యాలయ పరిసరాలలో చెత్త చెదారని సేకరించి పారబోయించారు. కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్ పంపించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో.. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం జరిగింది. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రయోజనం గురించి విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు ఈ కార్యక్రమంలో పలు విభాగాధిపతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏ.నారాయణపురంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాము

ప్లాస్టిక్ వాడకం తక్కువ చేసి, తడి పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలి.

ఎంపీడీఓ దివాకర్,ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు,గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో దివాకర్

అనంత రూరల్ మండలం ఏ. నారాయణపురం గ్రామం ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని ఎంపీడీఓ దివాకర్, ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు పిలుపు

హాజరైన టిడిపి నాయకులు ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు

నిచ్చారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఏ. నారాయణ పురం గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాని టీడీపీ నాయకులు, ప్రజలు, సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కర్లు,పంచాయతీ కార్మికులతో కలసి నిర్వహించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలలో మూడో శనివారం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని జిల్లా అధికారులు, అనంత అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల ఎమ్మెల్యే లు దగ్గుపాటి ప్రసాద్, పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఏ. నారాయణపురం గ్రామంలో నిర్వహించామన్నారు. స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా ఏ.నారాయణపురంను స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాతామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు, పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. గ్రామము లోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని,గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకుని పంచాయతీ కార్మికులకు చెత్త అందజేసే సమయంలో తడి పొడి చెత్తను వేరు చేసి అందజేయాలన్నారు.అనంతరం విద్యార్థులు నాయకులు ప్రజలు, సచివాలయ సిబ్బంది తో కలిసి తడి పొడి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాజు, టీడీపీ నాయకులు, ఓబులపతి , రఘు,వెంకట్ లక్ష్మి, వరాలు, రజిని, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఆడంబరంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్

- విద్యార్థులతో మానవహారం, ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాం : పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామంలో ఆడంబరంగా స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. అదేవిధంగా కందుకూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో విద్యార్థుల తో కలసి మానహారం నిర్వహించి అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ నెలలో మూడో శనివారం గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించి, గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి తడి పొడి చెత్త సేకరణ చేస్తూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ గ్రామంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. కేవలం పంచాయతీ సిబ్బంది మాత్రమే శ్రమిస్తే సరిపోదని దీనికి ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రజలు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 29న ఉచిత కత్నా కార్యక్రమం

కదిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఈ నెల 29వ తేదిన ఓడి చెరువు మండల కేంద్రంలో ఇస్లామిక్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ పిల్లలకు ఉచిత కత్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు షేక్ నిజాం వలి, డి.అబ్దుల్ హుస్సేన్, డి.హరీఫ్, ఎస్.ఫిరోజ్‌బాషాలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కత్నా పిల్లలకు కత్నా చేయించుకోవాల్సిన వారు 9640199811, 6301439100, 9704461510, 9966730793లకు ఫోన్‌లో సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు.

దివ్యాంగుల మండల సమాఖ్య భవనం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించండి

- మండల అధ్యక్షులు చాకలి నారాయణ

ఎమ్మెల్యేకి వినతిపత్రం అందిస్తున్న దివ్యాంగులు

శింగనమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో దివ్యాంగుల మండల సమాఖ్య భవనం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని వికలాంగుల మండల అధ్యక్షులు తరిమెల చాకలి నారాయణ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. స్థానిక తహశీల్దారుతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు చాకలి నారాయణ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 300 మంది దివ్యాంగులు ఉన్నామని తామంతా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, ఉల్లికల్లు బాలరెడ్డి, సుబ్బమ్మ, కుళ్లాయమ్మ, మట్లగొంది మల్లయ్య, పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు.

పోలీసులకు ప్రజలకు వారధి పాత్రికేయులే

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ పుల్లయ్య

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

పోలీసులకు ప్రజలకు వారధి పాత్రికేయులే, రాజకీయ ఒత్తిళ్లకు తగ్గేదే లేదు ప్రజా శ్రేయస్సు ప్రధానమని సీఐ పుల్లయ్య అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ పుల్లయ్య మాట్లాడుతూ మండల స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని, రాజకీయ ఒత్తిళ్లకు తగ్గేది లేదని ప్రజా శ్రేయస్సు ముఖ్యమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుల మండల యూనియన్ అధ్యక్షులు సాక్షి సుబ్బిరెడ్డి, ఉపాధ్యక్షులు వార్త నారాయణస్వామి, ప్రజాశక్తి పెద్దన్న, ది జర్నలిస్ట్ మహబూబ్ బాషా, అక్షర నారాయణస్వామి, యువతరం హనుమంతు, సాక్షి టీవీ రాము,రవి, కృష్ణంరాజు, శివ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య కాలనీలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయతీ పరిధిలోని జనచైతన్య కాలనీలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ దాసరి సునీత, ఎంపీడీవో సాల్మన్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వాడని నీటి తొట్లు, వాడేసిన కొబ్బరి బోండాలు, వాడని కూలర్లు దూరంగా ఉంచుకోవాలన్నారు. వాటిలో దోమలు అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. దోమల నివారణకు దోమతెరలు వేపాకు పొగ వాడుకోవాలన్నారు. మురికి కాలవల్లో ప్లాస్టిక్ వస్తువులు వ్యక్తపదార్థాలు వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఈ ఓ ఆర్ డి సదాశివ, ఏపీవో సుజాత, ఏపీఎం నారాయణ స్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, సచివాలయం సిబ్బంది కాలనీవాసులు రంగమ్మ, బాబా ఫక్రుద్దీను,సురేషు, బాలు, మునిరా, దూదేకుల మహబూబ్ బాషా పాల్గొన్నారు.

బీసీ బాలికల వసతి గృహంలో

స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర

అందించిన పిచ్చుక గూళ్లను చూపుతున్న విద్యార్థినీలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

వసతి గృహంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా అనంతపురంలో గ్రీన్ ఆర్మీ నిర్వాహకులు అనిల్ కుమార్ రెడ్డి బిసి బాలికల వసతి గృహంలో వంద పిచ్చుక గూళ్లను ఏర్పాటు చేసి విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్, బట్టతో చేసిన సంచులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, పిచ్చుకలు చిన్న చిన్న పక్షులు అంతరించి పోతున్న కారణంగా ఇంత వరకు లక్షా డేబ్బై వేల పిచ్చుక గూళ్లను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేశామని, వీటిని ప్రతి ఒక్కరూ కాపాడాలని విద్యార్థినీలకు చెప్పినారు. బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కుష్బుకొఠారి మాట్లాడుతూ.. సమాజంలో సమత్తూల్యత, పర్యావరణ సమత్తూల్యత అందరూ పాటిస్తూ వాటికోసం కృషి చేయాలని, విద్యార్థినీల కోసం ఉచితంగా పిచ్చుక గూళ్లు, శానిటరీ నాప్‌కిన్స్ బ్యాగ్ లను అందించిన అనిల్ కుమార్ ఎంతైనా అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిణి, హాస్ స్టేట్ ప్రెసిడెంట్ మస్తాన్, అనంతపురం హాస్ ప్రెసిడెంట్ మారుతీ ప్రసాద్, హాస్ మాధవిలత, సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు నేడు సన్మానం

అనంతపురం వైద్యం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కందుకూరి వీరేశలింగం పంతులు జిల్లా స్థాయి అవార్డు అందుకున్న అనంతవాసులకు నేడు లలిత కళాపరిషత్ వేదికగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లలిత కళాపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు గురుప్రసాద్ పద్మజలు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆహూడా చైర్మన్ టి సి వరుణ్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. కావున కళాభిమానులు కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

చేనేత కార్మికులు 200 యూనిట్లు ఉచిత కరెంట్ అమలుకు చర్యలు తీసుకోవాలి

-జౌళిశాఖ సహాయ సంచాలకులకు ఏపి చేనేత కార్మిక సంఘం వినతి

జౌళిశాఖాధికారికి వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మిక సంఘ నాయకులు

అనంతపురం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

చేనేత కార్మికులకు ప్రభుత్వం 200 యూనిట్లు ఉచితంగా కరెంటు ఇస్తూ జారీ చేసిన జిఓ మేరకు తక్షణం చర్యలు తీసుకుని అమలుకు శ్రీకారం చుట్టాలని ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా సమితి ఏపి చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులకు శనివారం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో తీవ్ర నిర్లక్ష్యం వహించడం వల్ల అనేక మంది ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొందన్నారు. పవర్‌లూమ్స్‌లో విపరీతంగా చేనేత రకాలు తయారు కావడం వల్ల అనేక మంది చేనేత కార్మికులు అప్పులుపాలౌతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు అవినీతికి తలొగ్గడం, ప్రజా ప్రతినిధులు స్పందిచకపోవడం, మాస్టర్ వీవర్స్ యజమానులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం వల్ల చేసిన చీరలకు సరైన కూలీ లేకపోవడం వల్ల చేనేత కార్మిక కుటుం బాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున జిల్లాలో వున్న చేనేత కార్మికులకు కనీసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం జిఓ ప్రకారం తక్షణం అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు వినతి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.శ్రీరాములు, పామిశెట్టి గోవిందు, సభ్యులు సి.ఎర్రిస్వామి, వెంకటరాముడు, ఎం.లోకనాథ్ పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తులపై అత్యున్నత న్యాయస్థానం స్టేటస్కోను సిపిఐ స్వాగతిస్తుంది- జాఫర్

అనంతపురం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

వక్ఫ్ ఆస్తులపై స్టేటస్‌కో విధిస్తూ వక్ఫ్ బోర్డులు, కౌన్సిల్‌లో నియామకాలకు అనుమతి నిరాకరిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేయడాన్ని సిపిఐ స్వాగతిస్తూ, హర్షం వ్యక్త చేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సి.జాఫర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు లేకుంటే కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సిజెఐ జస్టిస్ కె.వి.విశ్వనాథంతో కూడిన త్రిసభ్య ధర్మాసనం తేల్చిచెప్పిందని, ఇది కేంద్రానికి చెంపపెట్టు లాంటిదన్నారు. తదుపరి విచారణ వచ్చే నెల5న జరుగుతుందని అంతవరకు స్టేటస్కో విధించడం అభినందనీయమని, వక్ఫ్ సవరణ చట్టం ఉపసంహరించుకునేంత వరకు పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

అనంతపురం వైద్యం 1ఫోటోరైటప్(పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరిస్తున్న కార్యాలయ సిబ్బంది)ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమంఅనంతపురం వైద్యం ఏప్రిల్ 19 ప్రభాతవాత్ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛతా కార్యక్రమంలో పలు ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించే ప్రక్రియ చేపట్టారు. ముందుగా పొల్యూషన్ బోర్డ్ కంట్రోల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మని ప్రసాద్ ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరించి రీ సైక్లింగ్ కు తరలించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాల, రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ,ఆపిల్ ఇండస్ట్రీస్ ,సిప్లాన్ వెట్ ఫార్మా లలో అధీకృత రీసైక్లింగ్ యూనిట్లకు ఈవ్యర్థాల విభజన, పారవేయడంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచి పరిశ్రమలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

గార్లదిన్నెలో స్వచ్ఛ ఆంధ్రస్వర్ణఆంధ్ర దివాస్

ర్యాలీ చేపట్టిన గార్లదిన్నె ఎంపిడిఓ దృశ్యం

గార్లదిన్నె ఏప్రిల్ 19,ప్రభాతవార్త

స్వచ్ఛఆంధ్రస్వర్ణ ఆంధ్రాను ప్రతి ఒక్కరు అమలుచేస్తే గార్లదిన్నె ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని శనివారం నిర్వహించిన స్వచ్ఛఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపిడిఓ యోగనంద రెడ్డి పేర్కొన్నారు.అనంతరం గార్లదిన్నె పంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక డ్యాం రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛఆంధ్ర స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఈ వేస్ట్ అనే కార్యక్రమాన్ని ప్రారంబించామన్నారు. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్ పనికిరాని సామాగ్రిని ప్రత్యేకంగా సేకరించి డంపు యార్డ్ లో ప్రత్యేకమైన గదిలో ఉంచడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల వాతావరణ కాలుష్యమవుతుందన్నారు. భవిష్యత్తులో ఇది ప్రమాదమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ దామోదరమ్మ,ఆర్డబ్ల్యూఎస్ మండల ఇంజినీర్ లక్ష్మన్న,గ్రామ సర్పంచు వరికూటి సుబ్బమ్మ,గార్లదిన్నె పంచాయతీ కార్యదర్శి పి.చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గున్నారు.

ఘనంగా ప్రభాకర్ జి.నగరపాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

మంచి మార్కులు సాధించిన వారికి అందజేసిన మెమెంటోలు

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ప్రభాకర్ జి నగరపాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఉమాదేవి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పరీక్షలలో అందరికన్నా ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్క తరగతికి ఒక్కొక్కరికి రూ.1116 చొప్పున ఇస్తూ అలాగే మెమెంటోస్‌ను సర్టిఫికెట్స్‌ను శ్రీమాన్ పుట్టపర్తి తిరుమల శేషాచార్యుల వారి తండ్రి జ్ఞాపకార్థం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తెలియజేస్తూ.. విద్యార్థులు క్రమశిక్షణ, జ్ఞానం, నైతిక విలువతో ముందుకు కొనసాగాలని ఆశిస్తున్నానన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో అతిథులుగా కత్తి.విజయ్‌కుమార్, రషీద్ బాషా, శ్రీ కళా పీఠం సంస్థ డైరెక్టర్ ఎన్.శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

గ్రామమును స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతాం

విద్యార్థులతో కలిసి సిండికేట్‌నగర్ లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,మార్చి 19 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామం ను స్వర్ణ, స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్,కార్యదర్శి మహ మ్మద్ రఫీ పిలుపునిచ్చారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాచాన పల్లిలోని సిండికేట్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో శని వారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాని సచివా లయ ఉద్యోగులు, విద్యార్థులు, పంచాయతీ కార్మికులతో కలసి నిర్వహించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ , కార్యదర్శి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నెలలో మూడో శనివారం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని జిల్లా అధికారులు, రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాచానపల్లి గ్రామంలో నిర్వహించా మన్నారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా రాచానపల్లి ని స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాతామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు, పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. గ్రామము లోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని, గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం ఎంత వీలైతే అంత తక్కువ చేయాలన్నారు. అలాగే ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ కార్మికుల వచ్చినప్పుడు అందజేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామంనకు వ్యాపార వర్గాలు సహకరిం చాలని వ్యాపారులు స్వచ్ఛతను పాటించాలని ఎక్కడబడితే అక్కడ వ్యర్థ పదార్థాలను వేసి ప్రజలకు హాని కలిగించవద్దన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిల్లా నాగరాజు, బుల్లెట్ రఫీ, మంజు, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజలు,సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలి : విసి ఓఎస్‌డి దేవన్న

ఘనంగా జెఎన్‌టియుఏ కాలేజ్ డే, స్పోర్ట్స్ డే

విద్యార్థులకు మెమెంటోలు అందిస్తున్న విసి ఓఎస్‌డి దేవన్న

అనంతపురం సిటీ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకొని అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని జెఎన్‌టియుఏ విసి ఓఎస్‌డి దేవన్న సూచించారు. జెఎన్‌టియుఏ కాలేజ్ డే, స్పోర్ట్స్ డే కార్యక్రమాలను జెఎన్‌టియుఏ ఆడిటోరియంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెఎన్‌టియుఏ విసి ఓఎ

04ATP13_04ATP13.qxd 19-04-2025 PM 10:45 Page 1

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

-స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని స్థానిక బాలికల పాఠశాల విద్యార్థినీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే విద్యార్థులతో కలిసి పట్టణంలో బాలికల పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ ఆట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు మన కుటుంబ పరిసరాలను పరిపుభ్రంగా ఉంచుకుంటే మనమందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్ పవన్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఎంఈఓ చెన్నకృష్ణ, పాఠశాల సిబ్బంది, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు, అధికారులు కలిసి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

పెద్ద ఎత్తున రన్ ఫర్ జీసస్ ర్యాలీ

సిఎస్ఐ చర్చ్ పాస్టర్ బెన్హర్ బాబు ప్రార్థన చేసి జెండా ఊపి రన్ ఫర్ జీసస్‌సెస్ ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త బ్యూరో

అరవింద నగర్‌లోని జీసస్ కంఫ్యాషన్ చర్చ్ నుండి రన్ ఫర్ జీసస్ ర్యాలీ గౌరవ అధ్యక్షులు సిఎస్ఐ చర్చ్ పాస్టర్ బెన్హర్ బాబు ప్రార్థన చేసి జెండా ఊపి రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ అరవిందనగర్‌లోని సిఎస్ఐ చర్చి మీదుగా జడ్జి బంగ్లా, కోర్ట్ రోడ్‌లోని గాస్పల్ హాల్ అసెంబ్లీ వద్దకు చేరుకోగానే కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ర్యాలీలో పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రన్ ఫర్ జీసస్ ర్యాలీ క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్ మీదగా ఎస్ఐయు చర్చికి చేరుకున్నాక అక్కడ రన్ ఫర్ జీసస్ వైస్ చైర్మన్ ఎస్ఐయు చర్చి పాస్టర్ సంపత్ విజయ్ కుమార్ యేసుక్రీస్తు మరణ, పునరుత్థానం గురించిన సందేశాన్ని అందించారు. చివరగా రన్ ఫర్ జీసస్ చైర్మన్ టి.పి వరప్రసాద్ రెడ్డి ప్రార్థన ఆశీర్వాదాలతో ఈ కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రన్ ఫర్ జీసస్ చీఫ్ కన్వీనర్ కాంతి జాన్ వెస్లీ మాట్లాడుతూ.. ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్రైస్తవులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ మోసెస్ అనిల్ కుమార్, కో కన్వీనర్లు కొఠారి విక్టర్ డేనియల్, జి.విల్సన్, ఎన్. కమల్ వైస్ చైర్మన్లు ఫాదర్ జోసెఫ్, నెహెమ్యా నాగరాజు, ఎస్.యెషయా, టిడిపి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, నగరంలోని చర్చి పాస్టర్లు, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయడం ఎంతో ముఖ్యం

- జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ పేర్కొన్నారు. మూడో శనివారం సందర్భంగా, జిల్లా పంచాయతీరాజ్ శాఖ మరియు నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఇవ్యర్థాలపై నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నుండి వై జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు విద్యార్థులు, మహిళలతో కలసి పాల్గొన్నారు. అనంతరం వై జంక్షన్ వద్ద ఒక నిమిషం విద్యార్థులు, మహిళలతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 2022 నాటికి 8 కోట్ల టన్నుల ఇ వ్యర్థాలు వున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో వెల్లడించిందని, ఇందులో ఇరవై మిలియన్ టన్నులు మాత్రమే రీసైక్లింగ్ జరుగుతున్నట్టు పేర్కొందని తెలిపారు. మిగిలిన ఇవ్యర్థాలన్నీ అశాస్త్రీయ విధానంలోనే తొలగించడం జరుగుతోందని, ఇది మానవాళి మనుగడకే ప్రమాదకరమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాల్లో ఉత్పత్తి అయిన ఇ వ్యర్థాలను అభివృద్ధి చెందుతున్న దేశాల్లోకి ఓడల ద్వారా పంపిస్తున్నాయని ఇది ఎంతో ఆందోళనకరమన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇవ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ఇవ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినం వంటి లోహాలను వెలికితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్నత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా పోస్టర్ విడుదల

పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి (కల్చరల్), ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన మంగళవారం ఉదయం 9:00 గంటలకు హిందూపురంలోని శ్రీ బాలాజీ విద్యా విహార్ డిగ్రీ కళాశాలలో దాదాపు 20 కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలియజేశారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో బహుళ జాతీయ 20 కంపెనీలు పాల్గొనుచున్నాయని, వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మెగా జాబ్ మేళాలో టెక్ మహింద్ర, త్రెట్జ్ ఐటి, హ్యుండాయి మోటార్స్, టాటా ఎలక్ట్రానిక్స్, జెవై సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫ్లిప్‌కార్ట్, విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంజనీరింగ్, డా.రెడ్డీస్, మెడ్‌ప్లస్, కెఐఎంఎల్, డైకిన్ వంటి బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ, నర్సింగ్ లేదా ఏదైనా డిగ్రీ, బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ.10 వేల నుండి రూ.40 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు,9676706976 ,9966682246 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోగలరని కోరారు.

రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం... ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.

మట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా రైతాంగ సంక్షేమానికి, తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు... ఈ మేరకు రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను రాయితీతో రైతాంగానికి అందిస్తుందన్నారు.. స్థానిక మార్కెట్ యార్డ్‌లో శనివారం నియోజకవర్గంలోని గుత్తి, పామిడి మండలాలో రైతులకు 50 రాయితీపై యాంత్రికరణ వ్యవసాయ పనిముట్లను ఆయన పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా రైతులకు 46 రకాల విత్తనం గొర్లు, గుంటకల్లు, తైవాన్ స్ప్రేయర్లు, టిల్లర్లు ఇచ్చేది దాదాపు 11 లక్షల రూపాయల రాయితీపై రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 లక్షల రూపాయలు విలువైన డ్రోన్లను 80 శాతం రాయితీపై కేవలం రెండు లక్షలకే రైతులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు . గుత్తి మండలంలో తుర్కపల్లి, పామిడి మండలంలో సొరకాయల పేట గ్రామాలకు ఈ డ్రోన్లు మంజూరు అయ్యాయి అన్నారు... అవసరమైన ప్రతి రైతుకు ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మాజీ మార్కెట్ చైర్మన్, కత్రిమల ప్రభాకర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఏడిఏ వెంకట రాముడు, వ్యవసాయ అధికారులు ముస్తాక్ అహ్మద్, లీలా వసుంధర, టిడిపి నాయకులు బద్రి వలి, ఎంకే చౌదరి, సీనా, ప్రతాప్, దిల్ కాశీనా, ఎంపీటీసీ ధనుంజయ, సర్పంచ్ లింగమయ్య, సంజీవ్ కుమార్, మోహన్, ఏఈఓ కృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం

- జిల్లా ఎస్పీ వి.రత్న.

జిల్లాపోలీస్‌కార్యాలయం ఆవరణంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న జిల్లా ఎస్పి వి.రత్న

పుట్టపర్తి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో ముఖ్యమనిశ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ వి.రత్న పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీస్‌కార్యాలయం ఆవరణంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్త చెదారాన్ని , పిచ్చి మొక్కలను తొలగించారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ఎస్పీతో పాటు, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఎస్పి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐలు మహేష్, వలి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, డి టి ఆర్ బి సిఐ సతీష్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు వీరన్న, ప్రదీప్ సింగ్ , ఏఎస్ఐ శ్రీరాములు, ఏఆర్ సిబ్బంది , డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే దేశాభివృద్ధి....

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందాలి.... ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

తనకల్లు మండలంలోని టి సదుం గ్రామంలో శనివారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం టి సదుం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నే చేర్పించాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీ స్వామి మాట్లాడుతూ ఈ ఊరిలో 6,7తరగతులు కొనసాగించాలని కోరారు. అంతకు ముందు టి.సదుం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రహరి గోడ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రెడప్ప, ఎంఈఓలు లలితమ్మ, కళ్యాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళిస్వామి, పలువురు ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, శంకర్‌నాయుడు, శ్రీధర్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ పనుల్లో కూలీలతో మమేకమైన ఎమ్మెల్యే పరిటాల సునీత

టమోటాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కూలీలతో మమేకమై మాట్లాడుతున్న పరిటాల సునీత

రాప్తాడు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం తన సొంత వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న వ్యవసాయ పనులను పరిశీలించి కూలీలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంకటాపురం సమీపంలో తన వ్యవసాయ క్షేత్రంలో సాగు చేసిన టమోటా, వరి, అల్లనేరేడు పంటలను ఆమె పరిశీలించారు. కూలీలతో కలిసి టమోటా పొలంలో కాయలను పరిశీలించి వారితో మాట్లాడుతూ.. పంట దిగుబడులు గురించి ఆరాతీశారు. పంటదిగుబడులపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని అయితే అకాల వర్షాలకు ఎక్కడ చూసినా వరి సాగు చేసిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. వ్యవసాయ పనులకు వచ్చిన కూలీలతో గ్రామాలలో నెలకొన్న సమస్యలు ఏమైనా ఉన్నాయా ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందుతున్నాయా ఇంకా సమస్యలు తెలియజేయాలన్నారు. ఆమె వెంకట స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తు కోసం ఈవేస్ట్ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలి.

- ఈ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించాలి.

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.

సమావేశానికి హాజరైన గ్రామ ప్రజలు తదితరులు.

అనంతపురం రూరల్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఉజ్వల భవిష్యత్తు కోసం ఈవేస్ట్ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓడిఎఫ్ ప్లస్ కింద ఉన్న అనంతపురం రూరల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామం వద్దనున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం గ్రామ వద్దనున్న జాతీయ రహదారిలో ఈ వేస్ట్ కలెక్షన్ కౌంటర్ ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఈ వేస్ట్ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అక్కడే చలివేంద్రాన్ని ప్రారంభించి నీటిని తాగారు. అనంతరం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తదనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి మరుగుదొడ్లు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, జామ చెట్లను పెంచాలని, కేంద్రానికి బీరువా ఇవ్వాలని, టాయిలెట్లకు నీటి కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. ఆ తర్వాత గ్రామంలోని కుళ్లాయప్ప ఇంటికి వెళ్లి మరుగుదొడ్డి కట్టుకున్నారా అంటూ జిల్లా కలెక్టర్‌అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి, అక్కడ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వామ్యం చేసి గ్రామాల్లో పరిశుభ్రతపై ఎలాంటి యాక్టివిటీలు చేపడతారనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టాలని, కొత్త పరికరాలు వచ్చినప్పుడు పాత వాటిని వదిలివేయాలన్నారు. ఇళ్లతో పాటు ఆలయాలను కూడా పరిశుభ్రంగా పెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయని, కమ్యూనిటీ కాంప్లెక్స్ కూడా కట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లు ఇంటి వెనకాల ఉండేలా చూసుకోవాలన్నారు. పరిశుభ్రతఅనేది ఎంతోముఖ్యమని, ఈ విషయమై ప్రతిఒక్కరూఆలోచించాలన్నారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజలకు తాగడానికి నీటి సౌకర్యం ఉండాలన్నారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్లలో మండల వారిగా వర్మీ కంపోస్ట్ తయారు, అమ్మకాలు గురించిన వివరాలు అందజేయాలన్నారు. మండలంలో ప్రతి పొదుపు సంఘాల మహిళలు స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై సమావేశాలు నిర్వహించాలన్నారు. గ్రామస్తులంతా పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాలని సూచించారు.ఈ సందర్భంగా చేతులు ఎలా శుభ్రంగా కడుక్కోవాలి అనే విషయమై వైద్య శాఖ సిబ్బంది డెమో చేసి చూపించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి జిల్లా కలెక్టర్, తదితరులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పీ సిఈఓ రామచంద్రారెడ్డి, డిఎల్పిఓ విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ గురుప్రసాద్, ఎంపిడిఓ దివాకర్, తహసీల్దార్ మోహన్ కుమార్, ఈఓఆర్డి వెంకట నాయుడు, పంచాయతీ సెక్రెటరీ అశోక్ బాబు, మల్లికార్జున, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులను వేగవంతం చేయండి

- జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జెసి అభిషేక్‌కుమార్

పుట్టపర్తి ,ఏప్రిల్ 19, ప్రభాతవార్త

జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పెనుగొండ ఆర్డీవో ఆనంద్,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ కదిరి ఆర్డీవో శర్మ, ధర్మవరం ఆర్డివో మహేష్ మరియు సంబంధిత తాసిల్దారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్ హెచ్ 716 (జి) బి.కొత్తకోట నుండి గోరంట్ల, గోరంట్ల నుండి హిందూపూర్, ఎన్ హెచ్ 544 బెంగళూరు కడప విజయవాడ, ఎన్ హెచ్ 342 ముదిగుబ్బ పుట్టపర్తి, పుట్టపర్తి నుండి కోడూరు, ఎన్ హెచ్ 42 బత్తలపల్లి ముదిగుబ్బ, ఎన్ హెచ్ 42 కదిరికి సంబంధించి ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ వివరాలు పెండింగ్ పనులపై జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ముఖ్యంగా భూసేకరణ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని, అలాగే నష్టపరిహారాన్ని అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా రైతు లబ్ధిదారులకు అందించాలని సూచించారు. భూసేకరణ లో భాగంగా మంజూరైన నష్టపరిహారం అందించడంలో ఏమైనా కుటుంబ కోర్టు కేసులు పెండింగ్ ఉన్నట్లయితే వాటన్నింటినీ కోర్టులో డిపాజిట్ చేయుటకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా అదనంగా సేకరించినటువంటి భూములకు గ్రాడ్ట్ అవార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి తహసీల్దార్ కళ్యాణ్, కొత్తచెరువు నీలకంఠ రెడ్డి,హిందూపురము వెంకటేష్, తలపుల రెడ్డి శేఖర్, కదరి మురళి కృష్ణ, డిటి మహబూబ్ బాషా, గోరంట్ల చిలమత్తూరు, ముదిగుబ్బ ధర్మవరం నకు చెందిన తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రథమ వర్ధంతి

కంబదూరు , ఏప్రిల్ 19, ప్రభాతవార్త

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలో శనివారం దివంగత డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆమె భర్త రిటైర్డ్ ఎస్సై రాజేంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి చిత్రపటానికి పలువురు అధికారులు, ప్రజలు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అన్నమయ్య జిల్లా డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి రెవెన్యూ శాఖకు తీరనిలోటని పేర్కొన్నారు. హంద్రీనీవా డిప్యూటీ కలెక్టర్‌గా రమాదేవి అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడం చాలా బాధాకరమని విచారం వ్యక్తంచేశారు. కుటుంబ సభ్యులను వారు ఓదార్చుతూ మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డిఆర్ ఓ మధుసూదన్ రావు , రాయచోటి తహసీల్దార్ నరసింహ కుమార్, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, హంద్రీనీవా డిప్యూటీ తహసీల్దార్ మధు ఇతర రెవెన్యూ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు